'నీకేసి చూసినంతమంది...'

[చిన్న కథ]

నా స్నేహితులు వచ్చినప్పుడు నువ్వుకూడా వచ్చి మాతోబాటు కూర్చుని జంకులేకుండా ఎప్పుడు మాట్లాడుతావో అప్పుడే నాకు నిజమైన ఆనందం అని కథాప్రారంభంలో భార్యతో అన్న భర్త కథాంతంలో ఏమంటున్నాడో గమనించండి. స్త్రీస్వాతంత్ర్య వాదులుగావుండే కొందరు భర్తల మనఃపరిణామపుతీరు ఈకథ రూపిస్తూవుంది. —సంపాదకుడు.

రచయిత్రి:
శ్రీమతి బులుసు ప్రకాశమ్మ

౧

నేనో గొప్ప స్త్రీస్వాతంత్ర్యాభిమానిని. స్త్రీస్వాతంత్ర్యం నా ఆదర్శం. స్త్రీలకు పురుషులతోబాటు అన్ని విషయాలలోను సమానహక్కు లుండాలనేది నావాదన. ఈ విషయంమీద నేను అనేక స్త్రీల సభలలోనూ, పురుషుల సభలలోనూ ఉపన్యాసాలిస్తూ ఉంటాను.

గాంధీమహాత్ముడన్నా, అతడి సిద్ధాంతాలన్నా, నాకు అమిత గౌరవం. నా భార్యకూడా మంచి తెలివైనదీ ఉన్నతోద్దేశాలుగలదీను. మొదట్లో కాస్త పల్లెటూరిదేగాని, నా యెడతెగని ట్రైనింగువల్ల ఆదర్శనారిగా మారిపోయింది.

మాది మొదట్లో తెనాలితాలూకా కూచిపూడి. అందుచేత కాంగ్రెసుతత్వానికి మొదటి మెట్టయిన ఖద్దరుధారణ మాకు మొదటినుంచీ అలవాటే. రెండవ మెట్టు ఐన హిందీభాషాభ్యసనాన్ని కూడా, ఓవిధంగా మేము ఎక్కేశామనే చెప్పవచ్చు.

విశారదపరీక్షల ఫలితాలు రావడమూ; మాయిద్దరి నెంబర్లూ వరసగా ఇరవై, ఇరవైయొకటి అని పడడమూ కూడా జరిగింది. పదిరోజులుంది పట్టప్రదాన మహోత్సవము. ఇద్దరమూ వరుసగా శ్రీమతి.........గారు, శ్రీయుత ....గారు అని అధ్యక్షుడు అంటూంటే వెళ్ళి ఒక్కమారే డిగ్రీలు అందుకోబోతున్నాం.

మా లలిత సంతోషానికి మితిలేదు.

మామూలుగా వాళ్ళూ, వీళ్ళూ విశారద లవడంలోనూ- మా లలిత విశారద అవడంలోనూ, సహస్రం తేడా ఉంది. లలిత పల్లెటూరిపిల్ల, ఇల్లే వైకుంఠం, మొగుడే కైలాసం అన్న ధోరణిలో వచ్చింది కాపురానికి.

పొద్దస్తమానం ఇల్లు సవరణ, పాడుల సంరక్షణా, వంటచేయడం, ఆవంటని నేను వచ్చేటప్పటికి వేడిగా ఉంచాలని అవస్థపడడం— ఇదీ లలిత దినచర్య. ఇరుగొద్దు, పొరుగొద్దు. వాళ్ళ నాన్న చిన్నప్పుడు కాస్త సంస్కృతం నేర్పాడేమో, 'భర్తృహరి' అంటూ, ఓ పుస్తకంమాత్రం ఎప్పుడైనా చదువుకుంటుంది. నాస్నేహితులు మొగవాళ్లు ఎవరైనావస్తే వాకిట్లో చడి అవగానే తప్పుచేసినదానిలానుంచుని కిందచూస్తూ-లేరనో, ఉన్నారనో చెబుతుంది.

'పురుషులలాగే స్త్రీలుకూడా సర్వస్వతంత్రులు. స్త్రీ పురుషుడికంటె ఏ విధంగానూ తక్కువ కాదు. నీవు ఎవరికీ, చివరకి నాకూడా అంత విధేయత చూపడం అవసరంలేదు. నాస్నేహితులు వచ్చినప్పుడు నువ్వుకూడా వచ్చి మాతోబాటు కూర్చుని, జంకులేకుండా, ఎప్పుడు మాట్లాడతావో అప్పుడే నాకు నిజమైన ఆనందం కలగజేసినదానివౌతావు.' ఇది లలితకు నా మొదటిపాఠం.

హిందీలో అ, ఆ, లు మొదలెట్టిననాడే, సభ్య సంఘములో నడుచుకోవలసిన పద్ధతులమీద ఈపాఠం చెప్పాను. లలిత ఇప్పుడు అన్ని విషయములలోను ఉత్తీర్ణురాలైన విశారద.

౨

మెయిలు చాలా లేటుగా వచ్చింది స్టేషనుకి. స్టేషనంతా మనుష్యులమయం గా ఉంది. ఎవరో జమీందార్లుట. ఓ పెళ్ళివారుకూడా ఆరోజునే వచ్చారు ట్రైనుకి. చంకని పిల్లనెత్తుకుని, మసాలా గారెలు కొనుక్కుతింటున్న పల్లెటూరిపడుచు చొకామె—మసాలా గార్ల సందట్లో—మర చెంబుమరిచిపోయి వెళ్ళిపోతోంది.

కొత్తగా స్కౌటైన బాలుడొకడు చెంబు ఆవిడకు జాగ్రత్తగా సమర్పించి, వెంటనే ఆపనిని ఉపకారాలబుక్కులో రాసేసుకున్నాడు. ఆ నానాభాగ, నానా జాతి సమ్మేళనంలో నా పక్కనే నడుస్తున్న లలిత ఎటో తప్పిపోయింది.

లలితను ఆడవాళ్ళ ఇంటరులో కూచోబెడదామనుకున్నాను. రాత్రివేళ, నిద్రసమయం కూడాను. పల్లెటూరుపిల్ల, ఈ స్టేషన్లూ, ఈ గడబిడలూ, ఎన్నడైనా, చూసిందా? పెట్టిందా? అంచేతే తప్పిపోయింది. కూలివెధవ నామాటవినిపించుకోకుండా తనకి తోచినపెట్టిలోకి సామానుతో ప్రవేశించడమూ, వెనకాలే పరిగెడుతున్న నేనూ ఆపెట్టెలోకే ఎక్కడమూ నాకు తెలియకుండానే జరిగిపోయాయి. 'హమ్మయ్య బతికానుబాబూ, మీరూ ఇందులోకే ఒచ్చారూ' అంటూ లలిత జరిగి నాకు చోటిచ్చింది. నా సమకాలిక విశారదులు రామారావూ, సుబ్బారావూ, శాస్త్రీ లలితను జాగ్రత్తగా అక్కడ కూచోబెట్టినట్లు, తరువాత తెలిసింది నాకు.

ఎదరబల్లమీద కూచున్న పెద్దమనిషితో లలిత ఏదో సాహిత్యవిషయిక ప్రసంగం చేస్తోంది. ఇద్దరూ చలంగారి కథలలో భావనీ, వాడుకమాటలనీ పొగిడి, పొగిడి తన్మయులై పోతున్నారు. భావాలజోలికి పోవడంలేదు, అదీ ఒకందుకు మంచిదే అనుకున్నాను.

ఏంమంచి? పైకి అనకపోతేమాత్రం, మనసుల్లో అభావాలు సినీమాలాగ తిరగకుండా ఉంటాయా ? నిద్దరొస్తోందని ఆవలిస్తూ మాట్లాడకుండా కూచున్నాను.

పొడుగాటి ఒదులుచొక్కా, పక్క

పండితులకుమాత్రమే

వాత్స్యాయన కామసూత్రములు

యశోధరుని జయమంగళ వ్యాఖ్యయు, మూలసూత్రములును తేటతెల్లమగు ఆంధ్రవివరణము, విశేషాంశములు, పీఠికతో సహా శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారిచే కూర్చబడినది. పెద్దసైజున 800 పుటలుగల గ్రంథము- కామపురుషార్థమును గురించిన అన్ని సంగతులు గలవు.

రెండవకూర్పు — రు 10-0-0 — పోస్టుఖర్చులు ప్రత్యేకము.

గ్రంథము విలువయును, యోగ్యతయును ఆంధ్రదేశమునందలి ప్రతియొక్కరును ఎఱింగియుండుటచేతను దీనిని గుఱించి విశేషించి వ్రాయనవసర ముండదు. విద్వాంసులు, భాషాపారిశ్రామికులు, చారిత్రికాన్వేషణముచేయు సజ్జనులు తప్ప ఇతరుల కెవ్వరికిని ఎంతమూల్యము నొసంగినను ఈ గ్రంథమును విక్రయించుటగాని, మఱి ఇతరవిధములగాని ఈయము. గ్రంథమును చక్కగా సంరక్షించుకొని దుర్వినియోగమునకుఁ దావీయమని వ్రాతమూలకముగా పూచీనిచ్చువారు మాత్రమే ఈగ్రంథము కొఱకై ఆర్డరులను పంపవలెను. పాఠశాలలు, కళాశాలలు మొదలైనవాటిలో చదువు విద్యార్థులును; స్త్రీలును; గ్రంథమునుగాని, గ్రంథస్థములగు విషయములనుగాని సంరక్షణచేసికొనఁజాలని ఇతరులును ఈ గ్రంథమునకు ఆర్డర్లు పంపవలదు.

ఆంధ్రభూమి బుక్కుడిపో, వేపేరి, మదరాసు.

బొత్తాములూ, బెంగాలీ పంచకట్టూ, పేడిమూతీ, తేలకళ్ళూ, తుప్పలా లేగిన విగ్గులాంటి క్రాపూ, అర్థంగాని ఏదో లోకపుమాటలూ- భావకవిలా ఉన్నాడా పెద్దమనిషి. ఆయనను మా ఊరు వచ్చి, మాఇంట్లో పదిరోజు లుండమనీ, తనకి పద్యా లల్లడం నేర్పమనీ అడుగుతోంది లలిత. 'సరే' అంటున్నాడాయన. ఈ భావకవులదంతా అదోతంతు. లోకంలోఉండే ప్రతివస్తువూ, ప్రతి ప్రాణీ తమతో ఏదో బాధ చెప్పుకుంటోందంటూ, ఆ బాధని భావించుకుని, పద్యాలతో దానిని ఇతరులకు బోధ చేయడమూ, ప్రేయసి నొకత్తిని లేనిదాన్ని కల్పించుకునో, ఉన్నదాన్ని ఊహించుకునో

కొండను జారేమంచు
మిలమిలా
ఎండకుమెరిసే ఇసుక
తళతళా
పండబారినా ఆకు
బెళ బెళా
ఎండబారినా ఆకు
పెళపెళా
అన్నీ నీవే, అన్నిట నీవే
కనిపిస్తున్నావ్, ఉడికిస్తున్నావ్

అంటూ వలపోయడమూ, తప్పితే వీరికి వేరే పనున్నట్టు కనపడదు. ఈవేళ లలితకి ఎదర బెంచీమీద వీడు జతపడ్డాడేం? వీడు మా ఇంటికూడావచ్చి, లలితకు కవిత్వంకూడా నేర్పితే, ఆజానుబాహుణ్ణయిన నన్నో జువ్విచెట్టుగానో, సరుగుడు చెట్టుగానో పోల్చి ఈవిడ పద్యాలల్లడమూ, నేనవి పత్రికలలో చదివి, పొంగిపోవడమూ, సంభవిస్తుంది గాబోలు, లలితకు వాడితో మాట్లాడవద్దని, సంజ్ఞ చేదామాఅంటే, సుబ్బారావూ, రామారావూ, శాస్త్రి ఉన్నారు, అందుచేత ఊరుకున్నాను.

౩

దక్షిణభారత హిందీ ప్రచారక సభ వారు, స్నాతకుల నాహ్వానించడానికి చాలా ఆట్టహాసంగా ఏర్పాట్లుచేశారు. త్యాగరాజనగరంలో ఇందుకై అలంకరింపబడ్డవారి సభాభవనం నిజంగా ఒక నగరంలా ఉంది.

పట్టప్రదానానంతరం ఉపన్యాస పరీక్షకూడా ఏర్పాటుచేయబడింది. 'జవహర్లాలూ: కాంగ్రెస్' మీద లలితా; 'సాంఘికజీవితమూ: స్త్రీలూ' మీద నేనూ మాట్లాడడానికి నిర్ణయించుకున్నాము.

ఉపన్యాసపరీక్ష ప్రారంభమైంది. 'నేటి విద్యావిధానమూ' 'బాల్యవివాహములూ' 'రాజకీయమూ: స్త్రీలూ' ఇలాగ ఎన్నో విషయములు చర్చింపబడ్డాయి. అంతాకూడా, చాలా బాగానే మాట్లాడారు. మహాత్ముడిచలవ అనుకున్నాను. లలిత అనే పిలుపురావడమూ, లలిత వేదిక ఎక్కడమూ రెప్పపాటులో జరిగాయి. లలిత బాగా చెపుతుందో, చెప్పదో- రసాభాసు అవుతుందేమో అని, నాగుండెలు దడదడ కొట్టుకోడం మొదలెట్టాయి. వేదికమీద లలితమూర్తి నా కళ్ళకి ఎంతో అందంగా కనపడింది. ఆకుపచ్చ రిబ్బను బార్డరు ఖద్దరుచీర, పొట్టిజంపరూ, పచ్చని ఆమె శరీరంతో ఐక్యమైపోయి ఆమెకే తగినట్టున్నాయి, లోలకులు మాత్రమే కనిపించనిస్తున్న బర్మాముడీ, నేను ముచ్చటపడి కొన్న కళ్ళజోడూ, లలిత నిజంగా స్వరాజ్యలక్ష్మిలా ఉంది.

ఉపన్యాసం ముగించి లలిత వేదిక దిగుతూఉంటే కరతాళధ్వనులతో నా చెవులు గింగురెత్తిపోయాయి. సుబ్బారావూ, రామారావూ, శాస్త్రి లలితకు వరసగా షేక్‌హాండిచ్చి కుర్చీ చూపించారు. లలిత ప్రశంసలో లీనులై వున్న వారి ముఖాలను పరీక్షించడంలో పడి నేను నావంతు ఉపన్యాసంలో పలకడానికి నెమరువేసుకుంటూన్న ముక్కలు నాలుగూ మరిచిపోయాను. నా ఉపన్యాసం నాలుగు ముక్కల్లో ఐందనిపించి వచ్చికూచున్నాను.

౪

'చలం'గారి 'శశాంక' చదువుతున్నాను. పక్కఇంటి రేడియో తొమ్మిది కొట్టింది. నిద్దరపట్టడంలేదు. గాలి అతి చల్లగా వీస్తోంది, రాబోయేపెద్దవానకు దూతికలా ఉంది- ఆ చలిగాలి.

చిఱుజల్లు కిటికీలోంచి సందడిగా లోపలికి జొరబడుతోంది. తప్పుకొదా అని దీపం ఎగిరిపడుతోంది.

అద్దంమీద రెండు పిచికలు కూచుని, రహస్యం చెప్పుకుంటున్నాయి. కాళ్ళ దగ్గిర కాలూపైకిలాక్కున్నాను.

'యార్ కిమీఠీబాత్ సునీ దిలచాహత హైదిన్ రాత్' అని సన్నగా పాడుకుంటూ, లలిత మంచినీళ్లు పట్టుకుని వచ్చింది గదిలోకి. పచ్చటివళ్ళూ,